# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 39 పేజీలు - 6 గురువారం 02 జనవరి 2025


## సూర్యపేట జిల్లాలో విషాదం

● వ్యక్తిని బలిగొన్న భూ తగాదాలు

**తొలి అక్షరం/సూర్యాపేట,జనవరి1:** సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓనిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వేంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 01:**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. 'హ్యాపీ 2025! ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు మరియు అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలి' అని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్



● 13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం

● క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ వివరాలు 2లో

## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

● సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:** సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబస్‌లో వివరాలు 2లో

## ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు



● ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు

● మీడియా సమావేశంలో కెటిఆర్ వ్యాఖ్యలు

● పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:**కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం వివరాలు 2లో

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష




## భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే...



●హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:**ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు వివరాలు 2లో

## రెండు రోజులు రూ.680 కోట్ల మద్యం విక్రయాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:**నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం అమ్మకాలతో ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం సమకూరింది. డిసెంబర్ 30, 31వ తేదీల్లో (రెండు రోజుల్లో)నే రూ.680కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 31 వతేదీన రూ.282 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా, డిసెంబర్ 30వ తేదిన రూ.402కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,620 వైన్స్ షాపులు, 1,117 బార్ అండ్ రెస్టారెంట్, పబ్‌ల ద్వారా వివరాలు 2లో

## 16 మంది టీచర్లపై వేటు



## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷-లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷-లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు.

## మాదాపూర్‌లో ఐటి కంపెనీలో అగ్నిప్రమాదం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:** మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని ఓ వాణిజ్య సముదాయంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భవనం ఐదో అంతస్తులోని నిపున్ ఐటీ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంటలు చెలరేగాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని రెండు ్గ÷రిరజన్లతో మంటలు ఆర్పివేశారు. అగ్ని ప్రమాదంలో కార్యాలయంలోని సామగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిబూడిదయ్యాయి. వాణిజ్య సముదాయంలో మంటలు చెలరేగడంతో మిగిలిన కార్యాలయాల్లోని సిబ్బంది ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:** టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే...

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్‌ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.



## ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది.దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడుల ను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్‌ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరికికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ÷ాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## రెండు రోజులు రూ.680 కోట్ల మద్యం విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్సైజ్ శాఖకు ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. ఇక డిసెంబర్ 23వ తేదీన రూ. 193 కోట్లు, 24న రూ. 197 కోట్లు, 26న రూ. 192 కోట్లు, 27న రూ. 187 కోట్లు, 28న రూ. 191 కోట్లు, 30న రూ. 402 కోట్లు, 31న రూ. 282 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. **40 టీంలతో ఎక్సైజ్ దాడులు..** నూతన సంవత్సర వేడుకల్లో 40 టీంలతో ఎక్సైజ్ దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలా సన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున రెండు గంటల వరకు జరిగిన దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేశామన్నారు. రెండు చోట్ల గంజాయి పట్టుకోవడంతో పాటు ఒక పబ్బు పరిసర ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని ఆయన తెలిపారు. రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి తో పాటు 17 మంది అధికారులు నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి అక్రమ మద్యం, డ్రగ్స్ ఆక్రమ రవాణా గురించి పర్యవేక్షించారు. నూతన సంవత్సర సంబరాల్లో విధులు నిర్వహించిన సిబ్బందిని వివి కమలా సన్ రెడ్డి అభినందించారు.**287 ఈవెంట్స్ ద్వారా రూ.56.46 లక్షల ఆదాయం..** నూతన సంవత్సర వేడుకలకు ఎక్సైజ్ శాఖ 287 ఈవెంట్స్‌కు అనుమతులిచ్చింది. ఈ అనుమతుల ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ. 56.46లక్షల ఆదాయం సమకూరింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 243 అనుమతులు ఇవ్వగా మిగిలిన జిల్లాల్లో 44 అనుమతులు ఇచ్చారు. ఈవెంట్ అనుమతుల్లో రూ. 2.50 లక్షలతో ఒక అనుమతి, రూ. లక్ష తో మూడు అనుమతులు, రూ. 50 వేలతో ఏడు అనుమతులను ఇచ్చారు. 2023 డిసెంబర్ 31వ తేదీన 224 అనుమతులకు మంజూరు చేయగా రూ.44.76 లక్షల ఆదాయం వచ్చింది.


## ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:** కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.


## షరతుల పేరుతో రైతుల నోట్లో మట్టికొట్టే యత్నం

**• రైతుభరోసాపై హరీష్ రావు విమర్శలు**



**తొలి అక్షరం/సంగారెడ్డి,జనవరి1:** షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పత్తి, చెరకు, పసుపు పంటలకు ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారు. కొండలు, గుట్టలు సాగు చేసే వారికి రైతు భరోసా రాదని చెబుతున్నారు. ఇప్పుడు రైతు భరోసాకు కూడా షరతులు పెడుతున్నారు.రైతు భరోసా కోసం రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారంట. బడా కంపెనీలు, కార్పొరేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి షరతులు ఉండవు. రైతులను దోషిగా నిలబెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? రైతులను మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఏ దరఖాస్తు లేకుండా భారాస ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకుల చుట్టూ రైతులు తిరగాలని ఈ ప్రభుత్వం చూస్తోంది. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పినట్టు ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలి. వానాకాలం, యాసంగి పంటలకు కలిపి ఒకేసారి రూ.15వేల చొప్పున ఇవ్వాలి' అని

## 16 మంది టీచర్లపై వేటు




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:** యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 3న ఇందిరా పార్కు వద్ద బిసిల భారీ మహాసభ




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి1:**బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడితేవడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ మహాసభ పోస్టర్ ను ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం విడుదల చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్ తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఈ నెల 3న ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు మరిన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. బీసీల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని ఆ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటన చేశారు. తాము పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరవు తాయని, తమ హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని చెప్పారు. కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్ కాలేజీ ముందు బీసీ మహాసభ పోస్టర్లను తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషికి తాము మద్దతు ప్రకటిస్తున్నామని, విద్యార్థి లోకమంతా ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న కార్యక్రమల్లో పాల్గొంటామని ప్రకటించారు.కవిత నివాసంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లా శివశంకర్, పెంట రాజేష్, సుంకోజు కృష్ణమాచారి, ఆలకుంట్ల హరి, కుమారస్వామి, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, కోళ్ల శ్రీనివాస్, సాల్వా చారి, మురళి, నిమ్మల వీరన్న, లింగం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన పత్తి నాయక్ తండా వాసులు



**తొలి అక్షరం/చెన్నారావుపేట జనవరి 1:** పత్తి నాయక్ తండాను తిరిగి మా పాత గ్రామపంచాయతీ అమీనాబాద్ లో విలీనం చేయగలరని ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని కలిసి విన్నవించుకోవడం జరిగింది ఉమ్మడి గ్రామపంచాయతీ ఉన్నప్పుడు మేము అన్ని రకాల అభివృద్ధి జరిగిందని కొందరు పనిగట్టుకుని కుటుంబ పాలన వారసత్వ రాజకీయాల కోసం స్వార్థంతో ఆలోచిస్తూ అసత్య ఆరోపణ చేస్తూన్నారని అన్నారు. దయచేసి మా గ్రామ పంచాయతీని ఉమ్మడి గ్రామపంచాయతీ అమీనాబాద్ లో కల్పగలరని ఎమ్మెల్యే కోరినాము.. ఎమ్మెల్యే అన్ని విధాలు ఆలోచించి న్యాయం చేస్తానని తెలపడం జరిగింది దరావత్ రాములు రఘు రవి భీమా నరేష్ రమేష్ స్వామి విజయ్ గణేష్ శంకర్ గోపి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్, రావుల



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని నర్సంపేట క్యాంపు ఆఫీస్ లో కలిసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియచేసిన నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ బొడ్రాయి ఆంజనేయ దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు,ఇదునూరి సాయికృష్ణ,మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్ యాదవ్,ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న,లైశెట్టి వినయ్‌లు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం రోజు కిటకిటలాడిన ఏడుపాయల



**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 1:** ఆంగ్ల సంవత్సరాది నీ పురస్కరించుకొని ఏడుపాయల బుధవారం పెద్ద ఎత్తున భక్తులతో కిటకిటలాడింది, 2024 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2025 వ సంవత్సరంలోకి అడిగిన సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుపాయలకు చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు, పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కొత్త సంవత్సరంలో తమకు అన్ని శుభాలే కలగాలని అమ్మవారికి మొక్కుకున్నారు, జిల్లా నుండే కాకుండా పొరుగు జిల్లాలు ,రాష్ట్ర రాష్ట్రేతర భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుపాలకు చేరుకోవడంతో ఏడుపాయల భక్తుల రద్దీ తో కిట కిట లాడింది. పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకు సౌకర్యార్థం ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ తోపాటు ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. ఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్త గౌడ్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు



# ఆడిజిటల్ మీడియా చట్ట బద్ధతకు శాసన మండలిలో గళం వినిపిస్తా..!!: ఎమ్మెల్సీ తక్కళపల్లి రవీందర్ రావు..

**● డిజిటల్ మీడియాకు మద్దతు ప్రకటించిన వివిధ రాజకీయ వామ పక్షాల,ప్రజా సంఘాల నేతలు... ● మానుకోటలో డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంతకాల సేకరణ..**







**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్) జనవరి: 01:** సామాన్యులకు స్వరంగా పనిచేస్తున్న డిజిటల్ మీడియాకు చట్టబద్ధతకు శాసన మండలి సభలో తన గళాన్ని వినిపిస్తాన్నని ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు వెల్లడించారు.బుధవారం డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్,డిజిటల్ మీడియా జర్నలిస్టుల జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్,నేతృత్వంలో డి ఎం జే యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 21 నుండి జనవరి 5 వరకు తలపెట్టిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ వివిధ పక్షాలతో 'సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని మానుకోట జిల్లా కేంద్రంలో విస్తృతంగా నిర్వహించారు. రాజకీయ వామ పక్షాల,ప్రజాసంఘాలు నాయకులుతమ నాయకులు డిజిటల్ మీడియాకు మద్దతుగా సంతకాలు చేశారు .అనంతరం ఎమ్మెల్సీ తక్కళ పల్లి రవీందర్ రావు క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ ,సామాన్యుల గొంతుకగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో డిజిటల్ మీడియా ముందుంటుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

### జర్నలిస్టుల ఉద్యమానికి అండగా నిలుస్తాం: సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి రెడ్డి..

డిజిటల్ మీడియా హక్కుల సాధనకోసం భవిష్యత్తులో ఎలాంటి ఉద్యమాలు చెప్పట్టిన మీడియా జర్నలిస్టులకు అండగా నిలిచి పోరాటంలో చేయడంలో వెనుకాడబోమని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి రెడ్డి స్పష్టం చేశారు. గతంలో ప్రధాన మీడియా,పత్రికల్లో పనిచేసిన వారు ప్రస్తుతం డిజిటల్ మీడియా జర్నలిస్టులు డిజిటల్ మీడియాలోకి వచ్చి స్వతంత్ర జర్నలిస్టులు గా పని చేస్తూ సమాజ అభివృద్ధికి తమవంతుగా తోడ్పాటును అందిస్తున్నారని,డిజిటల్ మీడియా కు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రోజురోజుకి జర్నలిస్టుల పై దాడులు జరుగుతున్నాయని, మీడియా కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

### మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి: మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్..

జర్నలిస్టులపై దాడులు రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో ఆందోళన వ్యక్తం చేస్తూ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. సంతకాల సేకరణలో భాగంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించవలసిన అవసరం ఉందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. డిజిటల్ మీడియాలోకి వచ్చి స్వతంత్ర జర్నలిస్టులుగా పనిచేస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారని డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జే ఎమ్ ఎఎమ్ జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్. డిజిటల్ మీడియా జర్నలిస్టులు పోరండ్ల లక్ష్మయ్య , గొల్లపల్లి, విజయబాబులు పాల్గొన్నారు.

# ప్రతి అక్షరం ప్రజా సమస్యల పరిష్కార కోసమే...

**● యామ్స్ పెన్ ఎడిటర్ యాంసాని శ్రీనివాస్, అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్**







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి(మహేందర్), జనవరి1:** సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు ఎప్పుడూ ముందుంటానని,ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సమస్యను పరిష్కరించేందుకు యామ్స్ పెన్ తెలుగు ఇంగ్లీష్ దినపత్రిక సేవలందిస్తుందని ఎడిటర్ యాంసాని శ్రీనివాస్ తెలిపారు.గురువారం నూతన సంవత్సర క్యాలెండర్ ను కాజిపేట్ మీడియా పాయింట్లు అధ్యక్ష కార్యదర్శులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ...యాంసాని శ్రీనివాస్ సారథ్యంలో ఏకకాలంలో తెలుగు ఇంగ్లీషులో వెలుపడుతున్న దినపత్రిక ప్రజల ముందుకు రావడం సంతోషకర విషయం అన్నారు.పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో పత్రికా రంగం ఎంతో విస్తరించిందన్నారు.ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎడిటర్ యాంసాని శ్రీనివాస్ మాట్లాడుతూ....సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకపోవడం తద్వారా వివిధ దశల్లో తిరిగి ఉత్పన్నం కావడం శోచనీయం అలాంటి సందర్భంలో పత్రికల ద్వారా ప్రచురితమయ్యే అన్ని రకాల సమస్యలను ప్రభుత్వము ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నిబద్ధత కలిగిన విలేకరులతో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తారని ఈ సందర్భంగా ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించే దిశగా పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం పలువురు జర్నలిస్టులు యామ్స్ పెన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కట్కూరి రవికుమార్,కోశాధికారి కే.కుమారస్వామి, సీనియర్ జర్నలిస్టులు ఆడెపు రాజన్ బాబు,దండిగం రవీందర్ యాదవ్ తో పాటు యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,జర్నలిస్టులు టి.శ్యాంసుందర్, గౌని సాంబయ్య గౌడ్,పులి రంజిత్ గౌడ్,డి.శివకుమార్, ఎండి షాకీర్,డి.సుదర్శన్,ఫోటోగ్రాఫర్ బొమ్మల అశోక్, కుమార్ బోయిని బిక్షపతి యాదవ్, బి.గిరి,పోగుల కుమారస్వామి,బొగేటి సుకుమార్,సాయి,ప్రదీప్,శ్రీ హరి,రాజు,కందికట్ల వెంకట్,భూక్య సిద్దు నాయక్,వంగ రమేష్ యాదవ్,రాజేష్ గౌడ్,బత్తిని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగంలో పత్రికా రంగం ఎంతో విస్తరించింది



**● యామ్స్ పెన్ ఎడిటర్ యాంసాని శ్రీనివాస్,అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి(మహేందర్), జనవరి1:** పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో పత్రికా రంగం ఎంతో విస్తరించిందని యామ్స్ పెన్ తెలుగు ఇంగ్లీష్ దినపత్రిక సేవలందిస్తుందని ఎడిటర్ యాంసాని శ్రీనివాస్ అన్నారు.గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను అధ్యక్షుడు వేముల నాగరాజు తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యాంసాని శ్రీనివాస్ సారథ్యంలో ఏకకాలంలో తెలుగు ఇంగ్లీషులో వెలుపడుతున్న దినపత్రిక ప్రజల ముందుకు రావడం సంతోషకర విషయం అన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు ఎప్పుడూ ముందుంటానని,ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకపోవడం తద్వారా వివిధ దశల్లో తిరిగి ఉత్పన్నం కావడం శోచనీయం అలాంటి సందర్భంలో పత్రికల ద్వారా ప్రచురితమయ్యే అన్ని రకాల సమస్యలను ప్రభుత్వము ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. యామ్స్ పెన్ దినపత్రిక నిబద్ధత కలిగిన విలేకరులతో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తారని,ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించే దిశగా పనిచేస్తారని యామ్స్ పెన్ యాజమాన్యం ధీమా వ్యక్తం చేశారు.అనంతరం పలువురు జర్నలిస్టులు యామ్స్ పెన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్ తో పాటు ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్ కుమార్,దుర్గాప్రసాదరావు,బుడిగే శ్రీను గౌడ్,యాంసాని శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీలు సంపేట సుధాకర్,పోడిశెట్టి విష్ణువర్ధన్ కార్యవర్గ సభ్యులు ఎండి నయీమ్,కమటం వేణుగోపాల్,జనగాని ఆంజనేయులు,మంచాల రాజు,నన్నపనేని భరత్ కుమార్,దొమ్మాటి శ్రీకాంత్,డెస్క్ జర్నలిస్టులు బండి ఐలయ్య రాజు ధనుంజయ శ్రీనివాస్ మహేందర్ బండి రాజు అణువుల ప్రభాకర్ మహేందర్ తో పాటు యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమే ష్,సీనియర్ జర్న లిస్టులు గుండం రవీందర్ రెడ్డి, మెండు రవీ ందర్ సాయి ప్రదీప్, శ్రీ హరి రాజు,కందికట్ల వెంకట్,వంగ రమేష్ యాదవ్,రాజేష్ గౌడ్, జినుక వంశీనాథ్,సుంకరనేని నరసయ్య, సురాశి రమేష్,తోట తిరుమల్ పటేల్,భుఖ్య సిద్దు నాయక్ లు పాల్గొన్నారు.





# "తక్కళపల్లి"ని కలిసిన బిఆర్ఎస్ "నెల్లికుదురు "నాయకులు..

**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 1:** ఎమ్మెల్సీ తక్కళపల్లి రవీందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ మండల నాయకులు. బుధవారం ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ,శాసనమండలి సభ్యులు తక్కలపల్లి రవీందర్ రావు కార్యాలయంలో నెల్లికుదురు మండల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజాపాలనలో హామీలు అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడాలన్నారు.రవీందర్ రావు ను కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్,నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గుగులోత్ బిక్కు నాయక్,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు బానోత్ బీముడు,రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్,సీనియర్ నాయకులు మంద అశోక్ తదితరులు ఉన్నారు.

# కాసుల బ్రదర్‌చే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య




**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి1:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామం వాస్తవ్యులు కాసుల రాజనారాయణ చారి జన్మదిన సందర్భంగా వారి చేతుల మీదుగా పెద్ద కొర్పోల్ గ్రామంలోని రామాలయం ఆవరణలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వాటర్ ఆపిల్ మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మానవ పశు పక్షజాతులకు చెట్లే జీవనాధారం. పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పెంచడం వల్ల గాలి,నీడ,ఫలములు అందిస్తాయన్నారు. కాసుల బ్రదర్ చే మొక్క నాటిన శు భ సందర్భంలో నేను చేసే సామాజిక ఈ సేవను గుర్తించి నాకు శాలువాతో సత్కరించి అభినందించి శ్రీమద్భగవద్గీత బుక్ గిఫ్టుగా ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు పిల్లాపాపలతో నిండు నూరేళ్లు కలిగి ఉండాలని భగవంతుని వేడు కొని రాజా చారి కి జన్మదిన శుభాకాంక్షలు. అట్లాగే ప్రజలందరకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి
- తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్
- నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన కేటీఆర్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్01:** నూతన సంవత్సరం వచ్చిందంటే ప్రజలందరికీ చాలా సంతోషంగా ఉంటుంది. అలాగే ప్రజలు ఎన్నుకున్న నాయకులకు అయితే తమ అధినాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయాలనే తపన ఉంటుంది. అలాగే ఈరోజు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును తెలంగాణ భవన్ లో కలిసి సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే కేటీఆర్ కూడా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సత్కారానికి సంతోషించి ఆయనకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరము కేటీఆర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ద్వారా తయారు చేయించబడిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రామారావు నూతన సంవత్సరం తెలంగాణ ప్రజల్లో సుఖ సంతోషాలను నింపాలని, రాష్ట్ర ప్రజలందరూ నూతన సంవత్సరంలో క్షేమంగా ఉండాలని కోరుకున్నారు.



# పురుగుల మందు తాగిన వ్యక్తికి చికిత్స చేయించుచుండగా,పరిస్థితి విషమించి మృతి



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 01:** దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన ఉత్తం సోమయ్య వయసు 65. ఇతను గత కొంతకాలం నుంచి మద్యానికి బానిసై , ఇంట్లో కుటుంబ అవసరాలు పట్టించుకోకుండా, గొడవ పడుతూ ఇబ్బందులు పెట్టేవాడు. ఈ క్రమంలోనే 26.12.2024 న తన భార్య , వారి బంధువుల ఫంక్షన్ కి వెళ్లే క్రమంలో, ఆ ఫంక్షన్ వద్దని చెప్పి ఆమెతో గొడవపడి , క్షణికావేశంతో వారి ఇంట్లోనే ఉన్నా పురుగుల మందు త్రాగగా,వెంటనే అతన్ని వరంగల్ ఎంజీఎం తరలించి చికిత్స చేయించుచుండగా, నిన్నటి రోజు 31.12.2024 రాత్రి 10 గంటలకు ఎంజీఎం వరంగల్ లో చనిపోయినాడు. మృతుడి భార్య సాయమ్మ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడమైనది అని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు,తెలిపారు.

# నూతన సంవత్సరంలో, ప్రతి ఒక్కరి జీవితలలో ఆనందాలు వెల్లివిరియాలి : టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి1:** వరంగల్ జిల్లాని కొండ మండల కేంద్రంలో నుండి అందరూ సుఖసంతోషాలతో బాగు ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు, మహిళా కాంగ్రెస్ నాయకురాలకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు, నెక్కొండ పట్టణ, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులం దరికీ, 2025 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మండల టీ పి సీ సీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.

# షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లు మంజూరి చేయండి : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సబ్ స్టేషన్‌ల మంజురికై ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను కోరిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్01:** ఈ రోజు ప్రగతి భవన్ లో తెలంగాణ ఉప ముఖ్య మంత్రివర్యులు భట్టి విక్రమార్క ను కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గంలోని జిల్లేడ్– చౌదరిగూడ మండలంలోని లాల్ పహాడ్ , మల్కపహాడ్ గ్రామాల్లో, కొందుర్గ్ మండలంలోని మహదేవ్ పూర్, చెరుకుపల్లి గ్రామాల్లో అలాగే ఫరూఖ్ నగర్ లోని చింతగూడెం, ఎలికట్ట గ్రామాల్లో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరి చేయగలరని కోరారు. పైన పేర్కొన్న 6 గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరు చేస్తే విద్యుత్ అంతరాలు తగ్గించడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయవచ్చని తెలిపారు.

# జనం మెచ్చిన "జిల్లా పోలీస్ బాస్"

- పోలీసు బాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్..



**తొలి అక్షరం/మహబూబాబాద్ , జనవరి 1:** జనం మెచ్చిన జిల్లా అధికారిగా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ప్రజల గుండెలో నిలిచిపోయాడని టి యు డబ్ల్యూ జే(ఐ జేయు )జిల్లా అధ్యక్షులు సి హెచ్,శ్రీనివాస్ అన్నారు.బుధ వారం ఎస్పి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ కురవి ఆలయ దర్శనానికి వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ కి దూష్శాలువాతో సత్కారించి ప్రత్యేకంగా రూపొందించిన డైరీని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,శాంతి భద్రతలను కాపాడుటములో తన దైన శైలిలో సామాన్యులకు సైతం అందుబాటులో ఉంటూ జనం మెచ్చిన పోలీస్ బాస్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ జనం గుండెలో నిలిచిపోయడాన్నారు.



మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా తనదైన "ముద్ర"తో జనానికి చేరువుగా పోలీసింగ్ విధానాన్ని తీసుకవెల్తూ.., శాంతి భద్రతల పరిరక్షణ తోపాటు, మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ఆపదవచ్చిన, సహాయం అవసరమైన ప్రతి సందర్భంలోనూ మేమున్నామని ధైర్యం నింపే విధంగా జిల్లాపోలీస్ యంత్రాంగాన్ని ముందుకు నడుపుతున్న మా మహబూబాబాద్ జిల్లా పోలీస్ బాస్ సుధీర్ రాంనాద్ కేకన్ జన్మదిన శుభాకాంక్షలు,తెలుపు తూమీరు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,మరింత ఉన్నతోన్నతస్థాయికి చేరుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ మరో మారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**తొలి అక్షరం/జగిత్యాల, జనవరి 1:** ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బోగోజీ ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..ఈ సందర్బంగా వారు మాట్లాడతూ నూతన సంవత్సరం లో ప్రజలు అందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని, తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి పథం లో అగ్ర భాగన ఉండే విధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కొత్త. మోహన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి. విజయలక్ష్మి, దేవేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, నాయకులు గాజుల రాజేందర్, రమేష్ రావు, మున్నా, నేహాల్, రఘు వీర్ గౌడ్, బొల్లి శేఖర్,మహంకాళి. రాజన్న,షకీల్, రాజేందర్, షాకీర్, రాము, ఆశీఫ్, రాకేష్‌లు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్
- క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/టేకుమట్ల, డిసెంబర్ 1:** యువత చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మండలంలోని అంకుషాపూర్ యూత్ ఆధ్వర్యంలోసంక్రాంతి సెలవుల్లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ని ఆయన క్రీడాకారులు.నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ,సెలవు దినాల్లో యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా,క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.క్రీడా పోటీల వల్ల ఇతర ప్రాంతాల యువకులతో పరిచయాలు ఏర్పడి స్నేహ పూర్వకంగా వ్యవహరించడంతోపాటు, శారీరకంగా మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య.కోయల చిరంజీవి. వంగ నరేష్.నునేటి రమేష్.నానవేణి రాజు.గొల్లపల్లి శ్రీకాంత్.రాజు.పండుగ అనిల్‌నాయకులు అంకుషాపూర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**తొలి అక్షరం/జగిత్యాల, జనవరి 1:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.





## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే...

**తొలి అక్షరం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా చిల్వకోడూర్ గ్రామంలో బుధవారం రోజున శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## కొట్టుకంటి రాజేశ్వర్ రావును పరామర్శించిన కొప్పుల..



**తొలి అక్షరం/కరీంనగర్:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రాంబద్రునిపల్లి మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వరరావు కుమారుడు కోరుకంటి కోటేశ్వరరావు అనారోగ్యంతో కరీంనగర్ ప్రతిమా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ వారి వెంట పార్టీ అధ్యక్షులు లోక.మల్లారెడ్డి ఇరుగురాల, ఆనందం, వెల్మ సత్యనారాయణ రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్,కాశెట్టి వీరేశం,నాగుల,రాజశేఖర్ గౌడ్ ఉన్నారు.

## కె-5వ గనిలో సర్వీస్ లింక్డ్ ప్రమోషన్లు..



**తొలి అక్షరం/మందమర్రి:** మంచిర్యాల జిల్లా మందమర్రి కె.కె-5 గని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమం లో ఇన్చార్జి మేనేజర్, సిహెచ్.రమేష్ అధికారులకు, ఉద్యోగులకు, ముందుగా నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియ చేసారు. అలాగే ఉద్యోగులు అందరు వారి వ్యక్తి గత జీవితంలో ని, లక్ష్యాలను, రక్షనతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. కె.కె-5 గనిలో సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఆర్డర్లు 22 మంది ఉద్యోగులకు ఇన్చార్జి మేనేజర్ సి.హెచ్ రమేష్ అందచేసారు. మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, కెకె-5 పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, జనరల్ షిఫ్ట్ ఇన్చార్జి జశ్వంత్, ఇంజనీర్ శ్రీనివాస్,షిఫ్ట్ అండర్ మేనేజర్ రవి, గని సంక్షేమ అధికారి కార్తీక్,మరియు మేనేజ్మెంట్ ట్రైనీ పర్సనల్ శ్రీమతి ఆకుల రవళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బోడుప్పల్ నాయకులు

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, బోడుప్పల్ జనవరి 01:** సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ కార్పొరేటర్లుఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ భూక్య సుమన్, వారితోపాటు బి బ్లాక్ జనరల్ సెక్రెటరీ కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, చీరాల నరసింహ.



# డిఎం పద్మావతి ఆధ్వర్యంలో డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ), జనవరి1:**తొర్రూర్ డిపో గ్యారేజ్ ఆవరణంలో డిపో మేనేజర్ పద్మావతి అధ్యక్షతన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఏంవిఐ సాయిచరణ్,వెంకట్ రెడ్డి లు పాల్గొని జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ..ఈ జనవరి మాసంలో ఉదయం పొగ మంచు ఎక్కువగా కురుస్తున్నందున డ్రైవర్లు వాహనాలను ఏలాంటి యాక్సిడెంట్లు కాకుండా జాగ్రత్తగా నడపాలన్నారు.ప్రతి ఒక్కరూ టూవీలర్ నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. అదేవిధంగా డిఎం పద్మావతి మాట్లాడుతూ....ప్రతి ఒక్క ఉద్యోగి రోడ్ సేఫ్టీ పాటిస్తూ ఓపికతో జాగ్రత్తగా తమ విధులను నిర్వర్తించాలన్నారు. ఉద్యోగులు యోగా చేస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకొని విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్ కుమార్,ఎస్టిఐ రజిత రెడ్డి,ఎల్హెచ్ గోపాల్ రెడ్డి,ఏండిసి లు, సూపర్వైజర్లు,మెకానిక్ లు పాల్గొన్నారు.







## ప్రతి ఒక్కరూ సామాజిక దృక్పథంతో ముందుకెళ్లాలి

- నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ), జనవరి1:**ప్రతి ఒక్కరూ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తు చేసుకొని సామాజిక దృక్పథంతో ముందుకు వెళ్లాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ అన్నారు.నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ కమిటీ సభ్యులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన సంవత్సరంలో జరిగిన లోటు పాట్లు సాధించిన లక్ష్యాలు సాధించవలసిన లక్ష్యాలు నెరవేరిన విషయాలను ఇంకా కావలసిన పనులు లక్ష్యాలు ని కూడా ఈ సంవత్సరంలో కష్టాలను పారదూరి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరుకోవడం జరిగింది.ప్రతి ఒక్కరికి నేషనల్ హ్యూమన్ రైట్స్ అనేక సమస్యలపై అవగాహన కల్పిస్తూ లీగల్ సర్వీస్ ద్వారా సమస్యలకు పరిష్కారం మార్గం చూపుతామని గత సంవత్సరంలో సాధించిన విజయాలు ఇంకా సాధించవలసిన విజయాలు ఈ సంవత్సరంలో పూర్తి చేస్తామని సభ్యులకు ప్రజల కు విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.




# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- సంగెం మండలం పల్లర్ గూడ గ్రామం ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**తొలి అక్షరం/సంగెం, జనవరి 01:** సంగెం మండలంలోని పల్లార్ గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా పాలనాధికారి డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు. ఇందిరమ్మ యాప్ లో ఏ విధంగా లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మొబైల్ యాప్ ద్వారా ఆన్ లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పూర్తయిన సర్వే వివరాలను ఆరా తీశారు. ప్రజాపాలన లో దరఖాస్తులో నమోదు కాని వారి పేర్లు నమోదు చేసేలా ఎడిట్ ఆప్షన్ ఇస్తున్నామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులందరి పేర్లు అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు.. వాటి స్థానంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకొస్తే, అలాంటి వారి వివరాలను కూడా యాప్లో పొందుపర్చాలని సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వేలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల వివరాలు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలని, సర్వే ను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జడ్పీ సీఈవో రాంరెడ్డి, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో రవీందర్, గ్రామ కార్యదర్శి అజయ్, సెర్ప్ సీసీ బొజ్జ సురేష్, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమారస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# గన్నేరువరం పోలీస్‌లను ఆశ్రయించిన ప్రేమ జంట



**తొలి అక్షరం/కరీంనగర్, జనవరి 01:** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలకేంద్రానికి చెందిన ప్రేమ జంట పెళ్లి చేసుకుని పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. మండల కేంద్రం గన్నేరువరం చెందిన శివ, శిరీషాలు జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆలయంలో పెళ్లి చేసుకుని అనంతరం పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. దీంతో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

## ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలు పార్టీ నాయకులు...

**తొలి అక్షరం/మానకొండూర్,జనవరి 01:** మానకొండూర్ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్న ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్,ఇప్పలపల్లి చంద్రశేఖర్ లు ఉన్నారు.



## హైదరాబాద్ జోన్ శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు

**తొలి అక్షరం/హైదరాబాద్ జనవరి 01:** హైదరాబాద్ జోన్ శ్రీ చైతన్య స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ఖేల్ మహోత్సవ్ 2024-25 పేరుతో ఘనంగా బడంగ్పేట్ మున్సిపల్ గ్రౌండ్స్ లో వేడుక గా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేశ్వరం మండల విద్యాశాఖ అధికారి, శ్రీ కాస్యా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఎంతైనా ఉందని, సమయపాలన, భవిష్యత్తు ఆలోచన, క్రమశిక్షణ ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారని ఈ క్రీడలలో గెలవడం కంటే పాల్గొనటమే ఎక్కువ ముఖ్యమని ఉద్ఘాటించారు.గౌరవ అతిథులుగా విచ్చేసిన తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మరియు డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులకు అత్యున్నతమైన అకడమిక్ కరిక్యులం తోపాటు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు, కో-కరిక్యులర్ యాక్టివిటీస్ కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లోకల్ జోన్ స్కూల్స్ ఏ.జీ.ఎం.సయ్యద్ ఖాసీం అలీ మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులను చేయటం కోసం ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌కు విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పీఈటీలకు, వైస్- ప్రిన్సిపల్స్ కు, ప్రిన్సిపల్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. వివిధ బ్రాంచీల విద్యార్థులు ప్రదర్శించిన పలు సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఎంతో వేడుకగా జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో అకాడమిక్ కో-ఆర్డినేటర్స్ రమేష్, తులసి, మహాలక్ష్మి, రమ్య, ప్రిన్సిపల్స్ నాగరాజు ,సుదర్శన్ రెడ్డి, విజయ లక్ష్మి, రాజేందర్, లక్ష్మీనారాయణ ప్రసాద్, సుమలత , ప్రకాష్ నాథ్, అకడమిక్ డీన్స్, ప్రైమరీ, ప్రీ- ప్రైమరీ ఇన్చార్జులు, పీఈటీలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్,టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి..

- ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి
- గౌరవెల్లి కాలువలు పూర్తి చేసి పొలాలకు సాగు నీరు అందిస్తాం..
- హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..
- గ్రామాల్లో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి
- ఇప్పటికే మంజూరు అయినా పనులకు త్వరలోనే శంఖుస్థాపన
- గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలి
- ఇళ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో ఎవరి జోక్యం ఉండదు
- హుస్నాబాద్ మండల కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్





**తొలి అక్షరం/హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు.హుస్నాబాద్ మండల కార్యకర్తలతో జిల్లాల్లగడ్డ గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని 17 గ్రామాల అధ్యక్షులు పార్టీ ముఖ్య కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉండనున్నాయని ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురాలని సూచించారు.అందుకోసం నేతలు ఇప్పటి నుండే వ్యూహాత్మకంగా పని చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ సూచించారు.ఆర్టీసీ లో మహిళలకు ఇప్పటి వరకు 126 కోట్ల మంది ఉచితంగా ప్రయాణం చేశారని,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 రూపాయలకి గ్యాస్ అందిస్తున్నామని ఎవరికైనా ఇవి రాకపోతే గ్రామాల్లో పిర్యాదు చేయాలని సూచించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేసిందని ,ఇప్పటికే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని తెలిపారు.హుస్నాబాద్ పట్టణంలో ఇప్పటికే నాలుగు లైన్ల రహదారి కుడల్ల అభివృద్ధి ,ఎల్లమ్మ చెరువు



అభివృద్ధి, సర్వాయి పెట్, మహాసముద్రం గండి ద్వారా హుస్నాబాద్ ను టూరిజం లో మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే గౌరవెళ్ళి కాలువలు పూర్తి చేసి ఇక్కడి రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు. హుస్నాబాద్ లో నిరుద్యోగులకు ఇతర దేశాలకు వెళ్ళే వారికి టాం కాం కంపెనీ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చేస్తామని హామీ ఇచ్చారు.హుస్నాబాద్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. అక్కన్నపెట్ లో పారిశ్రామిక కారిడార్ ,ఇక్కడి వారికి విద్యా ,వైద్యంలో తమ ప్రథమ ప్రాధాన్యత గా చెప్పుకొచ్చారు. ఇక్కడి ప్రజలకు అనారోగ్యం వచ్చినప్పుడు చెసుకోవడానికి ప్రత్యేక అధికారిని నియమించినట్లు వెల్లడించారు. ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని ఇది పారదర్శకంగా జరుగుతుందని ఇందులో ఎవరి జోక్యం ఉండదని తెలిపారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. హైదరాబాద్ లో ఎన్ని సమావేశాలు ఉన్న హుస్నాబాద్ వారు వస్తే కలవడానికి వారికే ప్రాధానత్య ఉంటుందన్నారు. హుస్నాబాద్ కి 250 పడకల ఆసుపత్రి ,పెద్ద ఎత్తున రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే మంజూరు అయినా పనులకు శంకుస్థాపన చేసుకుంటామని వెల్లడించారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి

**తొలి అక్షరం/హైదరాబాద్:** సికింద్రాబాద్ లాలాపేట లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిందని విద్యార్థులకు అందుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలు దగ్గర పడుతున్నా నేపథ్యంలో అందరూ బాగా చదువుకోవాలని సూచించారు.నవంబర్ 1 నుండి అమలు చేస్తున్న కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహరం అందించాలని ఆదేశించారు. జనవరి 26 లోపు ఐరన్ ర్యాక్స్, బెడ్స్ అందిస్తామని అలాగే త్రాగునిటీ సరిగా సరిపోవడంలేదని విద్యార్థులు వివరించగల వెంటనే బోర్ ఏర్పాటు చేపట్టాలని ఆదేశించారు అదేవిదంగా పోటీ



పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తేవడం జరిగిందని గుణత్మకమైన విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాలలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల అద్దెలను 50 శాతం చెల్లించామని పిల్లల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వంట గది, డైనింగ్ హాల్, అలాగే



లాగిన్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ శోభన్ రెడ్డి ల తో కలసి కూర్చొని వారి సమస్యలను విని అక్కడికక్కడే అధికారులకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తిరుపతి, అసిస్టెంట్ బి. సి వెల్ఫేర్ అధికారులు నర్సింహులు, కృష్ణమాచారి, వార్డెన్ స్వర్ణలత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్



**తొలి అక్షరం/హసన్‌పర్తి, జనవరి 01:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ యుగంధర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కార్యక్రమాన్ని హన్మకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అలాగే వినయ భాస్కర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరారు. బి ఆర్ ఎస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ వీరితో పాటు పార్టీ సీనియర్ నాయకులు గిన్నారపు రవీందర్, మేకల యుగంధర్, 66 వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, పుల్ల నరేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలి: సిపిఐ నాయకుల డిమాండ్

**తొలి అక్షరం/కరీంనగర్ , జనవరి 01:** గన్నేరువరం మండలం హన్మాజీపల్లి పల్లిలో ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు హన్మాజీపల్లి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ మండల నాయకుడు పిప్పల్ల కనకయ్య మాట్లాడుతూ ఇండ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేసిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని కోరారు పట్టాలు ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారని ఇప్పటివరకు పట్టాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని గ్రామంలో దాదాపు 300 ఇండ్ల వరకు ఉన్నాయి దీని ద్వారా అర్హులైనటువంటి పేదలు ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులు గా మారుతున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పట్టాల పంపిణీ చేయాలి తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలోమండల నాయకులు కూన మల్లయ్య యువజన నాయకులు మోలుగురి ఆంజనేయులు దుర్మట్ల రాజమల్లు దాసరి రవి పూజారి మల్లయ్య అనవేనీ లక్ష్మాన్ పూజారి రాజయ్య రవి బత్తిని సంపత్ ఎండీ నయీమ్ తదితరులు పాల్గొన్నారు





## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి

**తొలి అక్షరం/మంథని:** మంథని నియోజకవర్గ ప్రజలకు,జిల్లా వాసులందరికి హృదయ పూర్వక 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.ఈ కొత్త సంవత్సరములో ప్రజలందరూ సుఖసంతోషాలతో,అష్ట ఐశ్వర్యాలతో,మరింత ఉన్నత స్థాయిలో గడపాలని భగవంతుని మనస్పూర్తిగా కోరుకుంటునామన్నారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు మా ప్రభుత్వం తరుపున,ప్రతి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఐటీ పరిశ్రమల,శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

## ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు నూతన సంవత్సర-2025 శుభాకాంక్షలు తెలిపిన పసునూరి మనోహర్, నేతలు

**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 1:** నూతన సంవత్సరం అడుగుడిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, బుధవారం హనుమకొండ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి,జిల్లా నాయకులు గుర్రపు యాదగిరి, ఇంద విజయ రావు తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 1:** హన్మకొండ ప్రజాభవన్ లో నేడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర-2025 క్యాలండర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ,హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నాయకులు కోన శ్రీకర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, బంక చంద్ర శేఖర్, రాజేశ్వరి , ఇందిరా , కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఆంగ్ల నూతన సంవత్సర ప్రత్యేక పూజలు

**- ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్**

**తొలి అక్షరం/వెల్గటూర్, జనవరి 01:** నూతన ఆంగ్ల సంవత్సర మొదటి రోజు పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామిని మరియు వేములవాడ సిరి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ వి ప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్. 2025 జనవరి మొదటి రోజున ఉదయం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం రాజరాజేశ్వర స్వామికి కోడె మూడుపులు చెల్లించికొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందించి ఆశీర్వదించారు.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొత్త సంవత్సరములో కాంగ్రెస్ ప్రజలకు అన్ని విధాలల అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తుందని, ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి జరగాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దైవాన్ని కోరినట్టు ఆయన తెలిపారు.